ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28.02.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సమకాలీన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అందించడంలో డిజైన్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి యోగా, నేచురోపతి, ఫార్మసీ రంగాల్లో ప్రామాణిక పద్ధతులు పాటించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు.
3. దేశంలోని ప్రజా ఆరోగ్య సంరక్షణా విధానాల్లో ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణలపై 9వ జాతీయ శిఖరాగ్ర సమావేశాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ఈరోజు ప్రారంభిస్తారు.
4. ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

GUJARAT-PREZ. NID CONVOCATION

సమకాలీన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అందించడంలో డిజైన్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ 44వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి… సంప్రదాయానికి, ఆధునికతకు మధ్య డిజైన్ వారధిగా పనిచేస్తుందని, మన దేశ ఘన వారసత్వాన్ని సంరక్షిస్తుందని అన్నారు. సామాజిక మార్పును తీసుకురావడంలో డిజైన్ పాత్రను గురించి చెబుతూ… ఆరోగ్య సంరక్షణ, పారిశుద్ధ్యం, గృహనిర్మాణం వంటి వివిధ సామాజిక రంగాలకు సంబంధించిన సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందించినందుకు భారత డిజైన్ పరిశ్రమ, NID వంటి సంస్థలను రాష్ట్రపతి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి

పీయూష్ గోయల్... ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్‌ను అవగాహన చేసుకోవాలని, అమృత్‌కాల్‌లో నవ భారతాన్ని రూపొందించేందుకు విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ప్రభృతులు పాల్గొన్నారు.

**NSD**
**PM-AYUSH**
సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి యోగా, నేచురోపతి, ఫార్మసీ రంగాల్లో ప్రామాణిక పద్ధతులు పాటించాలని ప్రధానమంత్రి నరేంద్రీమోదీ అన్నారు. నిన్న అయుష్ రంగంపై సమగ్ర సమీక్ష జరుపుతు... సంప్రదాయ వైద్య పరిజ్ఞానాన్ని పరిరక్షించడం ద్వారా దేశంలో ఆరోగ్య శ్రేయస్సుకు దోహదం చేయాలని పిలుపునిచ్చారు. 2014లో ఆయుష్ శాఖను ఏర్పాటు చేసినప్పటి నుంచీ మోదీ ఆ విభాగ పురోభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని, ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆయుష్ వైద్య విధానాల నుంచి సంపూర్ణ ఫలితాలు పొందేందుకు ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి చెప్పారు. రోగ నివారణకు దోహదం చేయడంతో పాటు ఔషధ మొక్కల పెంపకానికి ఊతమందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయుష్ ప్రధాన భూమిక వహిస్తోందన్నారు. ఆయుష్ రంగం అసాధారణ ఆర్థిక ప్రగతి సాధించిందని పేర్కొంటూ ఆ రంగంలో మార్కెట్ 2014లో 2.85 బిలియన్ డాలర్ల నుంచి 2023 నాటికి 23 బిలియన్ డాలర్లకు పెరిగిందని ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## EVE. PM-MAHAKUMBH
మహాకుంభ్ సంప్రదాయం వేల సంవత్సరాలుగా భారతదేశ జాతీయ చైతన్యాన్ని పునరుజ్జీవింపజేస్తోందని, దేశానికి, సమాజానికి కొత్త మార్గాలను సూచిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈసారి మహాకుంభ్ 144 సంవత్సరాల తర్వాత వచ్చిందని, మన దేశ అభివృద్ధి ప్రస్థానంలో ఈ కుంభమేళా కొత్త అధ్యాయం లిఖించిందని నరేంద్రమోదీ అన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి తన ఆలోచనలను ఈరోజు బ్లాగ్‌లో రాశారు. ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి

సంగమం వద్ద స్నానం చేయాలనే ఒకే ఉద్దేశ్యంతో ప్రతి భక్తుడు వచ్చారని అన్నారు. మహాకుంభ మేళాలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఒక రికార్డు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని బలంగా చాటడానికి పునాది వేసిందని అన్నారు. 45 రోజుల పాటు జరిగిన మహాకుంభ మేళా విజయవంతంగా పూర్తయినందుకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ నరేంద్రమోదీ, ఇందుకోసం ప్రజలు చేసిన కృషికి, సంకల్పానికి కృతజ్ఞతలు తెలిపారు.

సౌండ్ బైట్ ... మోదీ

NADDA-ODISHA VISIT

దేశంలోని ప్రజా ఆరోగ్య సంరక్షణా విధానాల్లో ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణలపై 9వ జాతీయ శిఖరాగ్ర సమావేశాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ఒడిశా లోని భువనేశ్వర్ లో ఈరోజు ప్రారంభిస్తారు. అలాగే పూరీలో 16వ కామన్ రివ్యూ మిషన్ నివేదికను కూడా ఆవిష్కరిస్తారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ ముఖేష్ మహాలింగ్, వివిధ రాష్ట్రాలకు చెందిన ఆరోగ్య కార్యదర్శులు ప్రారంభోత్సవానికి హాజరవుతారు. శిఖరాగ్ర సమావేశం అనంతరం నడ్డా పూరీలోని శ్రీ జగన్నాథ ఆలయాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం భువనేశ్వర్‌లో బిజెపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. రెండు రోజుల ఒడిశా పర్యటన నిమిత్తం నడ్డా నిన్న సాయంత్రం భువనేశ్వర్ చేరుకున్నారు.

PREZ EU – INDIA

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో ప్రతినిధుల స్థాయి చర్చలు జరుపుతారు. వాన్ డెర్ లేయన్ 22 మంది EU కమీషనర్లతో కలిసి రెండు రోజుల భారతదేశ పర్యటన కోసం నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. భారతదేశం, ఐరోపా 2004 నుండి వాణిజ్యం, పెట్టుబడి, వాతావరణ మార్పు, సైన్స్, టెక్నాలజీతో సహా వివిధ

రంగాల్లో వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. గత దశాబ్ద కాలంలో ద్వైపాక్షిక వాణిజ్యం 90 శాతం పెరిగింది. 2023-24లో EUతో వస్తువులలో ద్వైపాక్షిక వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా ఉంది. పునరుత్పాదక, హైడ్రోజన్ రంగంలో భారతీయ, యూరోపియన్ కంపెనీల మధ్య విస్తృతమైన పరిశ్రమ సహకారాలు ఉన్నాయి.

## NATIONAL SCIENCE DAY

ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త - సర్ సివి రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవాన్ని పాటిస్తారు. ఈ ఆవిష్కరణకు 1930లో సర్ రామన్‌కు నోబెల్ బహుమతి లభించింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర ఇతివృత్త కార్యక్రమాలు నిర్వహిస్తారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు 'నేషనల్ సైన్స్ డే 2025' ఉత్సవాలకు హాజరవుతారు. VIKSIT BHARAT కోసం విజ్ఞాన శాస్త్ర, నూతన ఆవిష్కరణల్లో ప్రపంచ నాయకత్వం కోసం భారత యువతకు సాధికారత కల్పించడం ఈ సంవత్సరం జాతీయ సైన్స్ డే ఇతివృత్తం. సైన్స్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం ఈనాటి ముఖ్య ఉద్దేశ్యం.

## JAISHANKAR - DANCE FESTIVAL

విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా నిన్న న్యూఢిల్లీలో జరిగిన 10వ ఇండియా ఇంటర్నేషనల్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ వసుదైవ కుటుంబకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్, రష్యా, మంగోలియా, రువాండా నుండి వచ్చిన కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. రష్యాకు చెందిన రాడుగా బృందం, మంగోలియాకు చెందిన ఖంగై ఖనియ్ ఎగ్ షి గ్లెన్, రువాండాకు చెందిన ఇంగాంజో న్గారి ప్రదర్శనలు ఇచ్చారు. వీరిలో భారతీయ కళాకారులు కూడా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలు వసుదైవ కుటుంబ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని డాక్టర్ జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. ఇండియన్ కౌన్సిల్ కల్చరల్ రిలేషన్స్, ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రత్యేక

**కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చేసిన కృషిని ఆయన అభినందించారు.**

**GUJARAT-PREZ. NID CONVOCATION**

**President Draupadi Murmu lauded the critical role played by the design sector in providing innovative solutions to contemporary challenges. Addressing the 44th convocation of the National Institute of Design in Ahmedabad, the president said design acts as a bridge between tradition and modernity. This fusion fosters innovation and preserves our rich heritage. President Murmu stressed the need to study and document India's rich design systems, especially the older, lesser-known designs. Highlighting the role of design in bringing social change, the President praised the Indian design industry and institutions like NID for providing innovative solutions to real-world problems pertaining to various social sectors, such as healthcare, sanitation, and housing, among others. The Union Minister of Commerce and Industry, Piyush Goyal, urged students to realize the vision of Prime Minister Narendra Modi—Design in India, Design for the World. He asked students to contribute to creating a New India in Amrit Kaal. Gujarat Governor Acharya Devvrat and Chief Minister Bhupendra Patel were also present on the occasion.**

**PM-AYUSH**

**Prime Minister Narendra Modi today chaired a high-level meeting in New Delhi to review the Ayush sector. In the meeting, the Prime Minister emphasized the sector's significant contributions in promoting preventive healthcare, boosting rural economies through medicinal plant cultivation, and enhancing the country's global standing as a leader in traditional medicine. He highlighted the sector's resilience and growth, noting its increasing acceptance worldwide and its potential to drive sustainable development and employment generation. The Prime Minister reiterated that the government is committed to strengthening the Ayush sector with a focus on research and innovation. He also emphasised the need to promote holistic and**

**integrated health and standard protocols for Yoga, Naturopathy, and the Pharmacy Sector. The Prime Minister emphasized that transparency must remain the bedrock of all operations within the government across sectors. He directed all stakeholders to uphold the highest standards of integrity, ensuring that their work is guided solely by the rule of law and for the public good. The Ayush sector has demonstrated exponential economic growth, with the manufacturing market size surging from 2.85 billion dollars in 2014 to 23 billion dollars in 2023. The country has established itself as a global leader in evidence-based traditional medicine, with the Ayush Research Portal now hosting over 43 thousand studies. The meeting was attended by Union Health Minister Jagat Prakash Nadda, Principal Secretary to the Prime Minister Dr. PK Mishra, and other senior officials.**

**PREZ EU - INDIA**

**Prime Minister Narendra Modi will hold delegation-level talks with President of the European Commission, Ursula von der Leyen in Delhi today. President von der Leyen arrived in Delhi yesterday for a two-day visit to India, accompanied by 22 of the 27 EU Commissioners. This is the first-ever visit of the EU College of Commissioners to India and marks the first trip outside Europe for the new College of Commissioners, which took office in December last year. The visit is expected to further strengthen bilateral relations based on growing convergences. Our correspondent has filed this report:**

***India and Europe are strategic partners since 2004 and their bilateral ties have expanded and deepened across a wide range of areas. The ties are multifaceted and cover a broad spectrum of areas including trade, investment, climate change, and science and technology. The EU is India's largest trading partner in Goods. Bilateral Trade has increased 90 percent in the past one decade. Bilateral trade in Goods with the EU for 2023-24 stood at 135 billion dollars. There are extensive industry collaborations between Indian and European companies in the renewable and hydrogen sector. EU has joined India's flagship international***

*initiative on solar energy, the International Solar Alliance. Suparna Saikia, Akashvani News, Delhi.*

**NATIONAL SCIENCE DAY**

**National Science Day is being celebrated across the country today. The day is observed every year on 28th of February to commemorate the discovery of the 'Raman Effect' by the eminent physicist Sir C.V. Raman. Sir Raman was awarded the Nobel Prize in 1930 for this groundbreaking discovery. National Science Day features a variety of theme-based science communication activities held throughout the country. Union Minister of Science and Technology, Dr. Jitendra Singh, will also be attending the 'National Science Day 2025' celebrations today.**

*The theme for this year's National Science Day is Empowering Indian Youth for Global Leadership in Science & Innovation for VIKSIT BHARAT. The day aims to spread the message of the importance of science and its application among the people. It also aims to showcase all the activities, efforts, and achievements in science for the welfare of human beings as well as the implementation of new technologies for the development of science. In its future vision, the government under its INSPIRE-MANAK scheme will expand its reach to Class 11 and 12 students, ensuring that more young minds are engaged in scientific innovation at a crucial stage of their education. This initiative is expected to strengthen the country's scientific workforce and global leadership in research and development. With advancements in quantum computing, AI, geospatial technology, and climate research, alongside initiatives fostering inclusivity and young talent, India is shaping a future driven by science and technology. Bhanu Pratap Singh, Akashvani News, Delhi*

**NADDA-ODISHA VISIT**

**Union Health and Family Welfare Minister JP Nadda, arrived in Bhubaneswar yesterday evening on a two-day visit to Odisha. Today, he is scheduled to inaugurate the 9th National Summit on Good, Replicable Practices, and Innovation in Public Healthcare Systems in India, as well as unveil the report of the 16th Common**

**Review Mission at Puri. The summit is being organized by the National Health Mission. Odisha Chief Minister Mohan Charan Majhi, Health Minister Dr. Mukesh Mahaling, and health secretaries from various states are also expected to attend the inaugural ceremony. After the summit, Mr. Nadda will visit the Sri Jagannath Temple in Puri. Moreover, Mr. Nadda is scheduled to meet BJP leaders and workers in Bhubaneswar this afternoon to discuss party affairs in Odisha.**

## JAISHANKAR - DANCE FESTIVAL

**External Affairs Minister Dr. S. Jaishankar and Delhi Lieutenant Governor Vinai Kumar Saxena attended the 10th India International Dance and Music Festival - Vasudhaiva Kutumbakam in New Delhi yesterday. During the event, Dr. Jaishankar and Mr. Saxena witnessed performances by artists from India, Russia, Mongolia, and Rwanda. The event featured performances by the ensemble Raduga from Russia, Khangai Khanii Egshiglen from Mongolia, and Inganzo Ngari from Rwanda, who were also joined by Indian artists. In a social media post, Dr Jaishankar said that the performances embody the spirit of Vasudhaiva Kutumbakam. He also appreciated the efforts of Indian Council Cultural Relations and the Delhi Development Authority for organising this special event at the Baansera Park on the banks of Yamuna.**